తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
16 మే 2026
పేజీలు : 8
Follow :



## ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు.అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో తూర్పు తెలంగాణ ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సు నిర్వహించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని దేవి, సభ్యురాలు సుజనా యాదవ్, సభ్యులు ఎస్.సుధీర్ రెడ్డితో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు.నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు.ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని స్పష్టం చేశారు.ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు.ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో

మిగతా 2లో



## గాంధీజీ విద్యార్థులను అభినందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి, మే,15(జనం సాక్షి)** పదవ తరగతి ఫలితాలలో గాంధీజీ విద్యార్థులు నాంపల్లి మండలంలో ప్రథమ ర్యాంకులు సాధించిన కర్నాటి భువన, వల్లపు శ్రీజ లను మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్‌లోనీ తన నివాసంలో విద్యార్థులను శాలువా,పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు.భువన సాధించిన ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ పాఠశాల చైర్మన్ కోడి శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు టాపర్‌గా 'గాంధీజీ' విద్యార్థిని ఘన సన్మానించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్తా లోపలి పేజీలో

## 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది : ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం, మే 15( జనంసాక్షి)** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధపడుతున్నారని వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలుపెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.






## ఐదుగురు గంజాయి నిందితుల అరెస్టు

### లక్ష రూపాయల విలువ గలిగిన 2.2 కేజీల గంజాయి, 2 కత్తులు, 3 సెల్ ఫోన్లు,1 బైకు స్వాధీనం..

కనగల్లు మే 15 (జనంసాక్షి)
గంజాయి సేవించడమే కాకుండా విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు.డి.ఎస్.పి శివరామిరెడ్డి వెల్లడిస్తున్న వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల ప్రకారం మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో గురువారం సాయంత్రం రోడ్డు మార్గంలో పోలీసుల పర్యవేక్షణలో జి ఎల్ గార్డెన్ వెనుక వైపు వేప చెట్టు కింద 5 వ్యక్తులు గంజాయిని పంచుకొని తిరుగు ప్రయాణమైతున్న క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజల సమాచారం మేరకు కనగల్ ఎస్సై కే రాజీవ్ రెడ్డి వారి సిబ్బందితో సంఘటన స్థలముకు వెళ్లి పరిశీలించగా వారి వద్ద ఒక మోటార్ వాహనం నుంచి గంజాయిని పంపిణీ చేసుకుంటున్న వ్యక్తులు జి ఎడవల్లి గ్రామానికి చెందిన బొడ్డు చందు, కానుగు సాయి రామ్ (జి ఎడవెల్లి) జిల్లా చందు (జి ఎడవెల్లి) చాడ క్రాంతి కుమార్ (పొనుగోడు) బొమ్మరగొన అంజి అలియాస్ నిరంజన్ (జి ఎడవల్లి) వారి వద్ద నుంచి లక్ష రూపాయల విలువచేసే 2.2 కేజీల గంజాయితోపాటు 3 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం ఉన్నది. వారిని పట్టుకొన సమగ్ర విచారణ చేయగా గత మూడు నెలల నుంచి గంజాయి వ్యాపారం చేస్తున్నామని హైదరాబాదులోని దూల్పేట్ నగరం నుంచి మన్ని అనే మహిళ నుంచి కొనుగోలు చేసి వాడుతున్నామని తెలిపినట్టు డిఎస్పి వెల్లడించారు. గంజాయి విక్రయించిన, వాడిన పట్టుబడిన వ్యక్తులను కఠినంగా శిక్షించనున్నట్లు డి.ఎస్.పి శివరామిరెడ్డి హెచ్చరించారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో సహకరించిన చండూరు సిఐ రాము, ఎస్సై రాజీవ్ రెడ్డి, సిబ్బంది రమేష్, సురేష్ విజయ్ శేఖర్ రవీందర్ రెడ్డి వెంకన్న వీరయ్య వెంకటరెడ్డి గోపి లను నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి అభినందించారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- రెండుసార్లు ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ కాశి



**హుజూర్ నగర్ రూరల్, (జనంసాక్షి) :** గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ఖాసిం డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు. ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు. పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు. పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని, ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నదని ఆరోపించారు. రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు. వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు. అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలు తీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డులను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు కృష్ణారెడ్డి, రామిరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న, మహేష్, నరేష్, రబియా, వెంకమ్మ , నరసమ్మ, మంగమ్మ, సైదమ్మ, పుల్లమ్మ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలను, మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని పేర్కొన్నారు.గ్రామ స్వరాజ్యం రావడమే అసలైన లక్ష్యమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ప్రతి గ్రామం, మున్సిపాలిటీని ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్ష ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు



**సూర్యాపేట (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నిర్వహణను చేపట్టే ఆర్యవైశ్య ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోటి చేసే అభ్యర్దులు నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చేసిన రసీదుతో పాటు నామినేషన్ పత్రంలో ఉన్న పూర్తి వివరాలు తెలుపుతూ ఎన్నికల అధికారులకు సమర్పించాలని అన్నారు.ఈ నెల 31న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ కాపీలను సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు కర్నాటి కిషన్, జిల్లా ఆర్య వైశ్య సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య, నాయకులు తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తప్పి గాంధి, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయలు గుండా రమేష్, పివి లక్ష్మినారాయణ, దేవరశెట్టి జనార్ధన్, వనమాల వెంకటేశ్వర్లు, జల్లిగప్పు యాదగిరి, నీలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై చలికంటి నరేష్ ని హుజూర్ నగర్ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. శుక్రవారం ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పలు విషయాలపై నేరాలను నియంత్రించడం, యువత మత్తుకి అలవాటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అలాగే పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య, పట్టణంలో పలు కాలనీలో రాత్రిపూట పెట్రోలింగ్ చేయడం లాంటి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, పట్టణ కార్యదర్శిలు గుగులోతు రవి, రాళ్లబండి రామారావు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవ దానం సమాజానికి మార్గదర్శకం




**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో నివాసం ఉంటున్న వలవోజు రమేష్ తన మరణానంతరం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం అవయవ దానానికి తన అంగీకారాన్ని తెలియజేస్తూ స్పందన శరీర, అవయవ దాన సంస్థ సభ్యులకు అంగీకార పత్రాన్ని అందజేశారు.తన అనారోగ్యం దృష్ట్యా దివంగతులైన పిదప సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సత్సంకల్పంతో అవయవదానానికి అంగీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్పందన అవయవదాన సంస్థ అధ్యక్ష కార్యదర్శులు, గుండా రమేష్, మిట్టకోల కోటయ్య, కోశాధికారి హెచ్.పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదర్శ సామాజిక సేవ అవయవదానం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవయవదాన పత్రాన్ని వలవోజు రమేష్ సోదరుడు వలవోజు వెంకన్నకు అందజేశారు.

# జలసంచార్-జల్ భగీ దారి పై అవగాహన



**కనగల్లు, మే 15 (జనంసాక్షి)** జల శక్తి అభియాన్ కార్యక్రమములో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జలసంచార్-జల్ భగీ దారి పై అధికారులు నీటి పొదుపుపై శుక్రవారం కనగల్లు గ్రామపంచాయతీ లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను తీసుకోవాలని వీటి వలన భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి నీటి సమస్యను తలెత్తకుండా ఉంటుందన్నారు. ప్రకృతి సహజసిద్ధంగా వచ్చే వనరులను కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం పర్వతగిరి, కనగల్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ తలెత్తిన సమస్యలపై ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు నింపి ఉండడంతో లారీల సమస్య ఉందని గ్రహించిన పీడీ వెంటనే లారీల కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. పిడి వెంట ఎంపీడీవో ఏ వేద రక్షిత, ఎంపీ ఓ పి సతీష్ కుమార్, కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, ఏపీవో బి సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ ఎం రమేష్,పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఉప సర్పంచ్ మండ లి చంద్రయ్య, ఏపీఎం దాసరి మహేశ్వర రావు, సీసీలు ఇద్దయ్య, ప్రభాకర్, విజయ లక్ష్మి, నవిత, వివోఏలు యమున, ధనలక్ష్మి, మహిళా సంఘ బంధ సభ్యురాలు, పాల్గొన్నారు.

## ఉద్యమకారులను అరెస్టు చేయడం హేయమైన చర్య

### సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ, మే 15 (జనంసాక్షి)**
ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కాలయాపన పేరుతో ఉద్యమ కారులను మోసం చేయాలనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి కార్యక్రమం పేరుతో కొన్ని ఉద్యమసంఘాలు పిలుపునివ్వడంతో ప్రభుత్వం పోలీసులు ఉద్యమకారుల హక్కుల కోసం కొట్లాడుతున్న వివిధ సంఘాల ఉద్యమకారులను శుక్రవారం అర్ధరాత్రి నుండే అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని మలిదశ ఉద్యమకారుడు టియుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆరోపించారు .ఇవాళ మీరు పదవులు అనుభవిస్తున్నారంటే అది ఉద్యమకారుల త్యాగాల ఫలితమే అని గుర్తించాలని అన్నారు అనేకమంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి జైలు నిర్బంధాలను ఎదుర్కొని కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా చితికిపోయి రోజుకు ఒక ఉద్యమకారుడు పిట్టలు రాలినట్లు రాలిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేయడం మూర్ఖత్వమని ఆయన హెచ్చరించారు. జూన్ 2 నాడు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన రాకపోతే ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

## శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్గా గుంటి మహేష్ యాదవ్

**యాదాద్రి జిల్లా తుర్కపల్లి, మే 15 (జనం సాక్షి)**
తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ వేంకటగిరి స్వయంభు లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్గా గుంటి మహేష్ యాదవ్ ను నియమించారు. కమిటీ సభ్యులు వేముల లక్ష్మి దశరథ ,కల్లూరి వాసుదేవరెడ్డి , కొడపాక మహేష్ ,పల్లెపాటి కరుణాకర్ లను నియమించారు .ఈ సందర్భంగా ఎండోమెంట్ ఆఫీసర్ నిఖిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో పూజారి రమాకాంత్ శర్మ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీను, వార్డు సభ్యులు అక్షిత మహేష్, నారా నాగరాజు, రావుల మహేశ్వరి మల్లేష్, పల్లెపాటి అనిల్, కల్లూరి శ్రీనాథ్, గుంటి లావణ్య నాగరాజు, గ్రామస్తులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండు బసవయ్య యాదవ్, గుంటి ఐలయ్య, రాములు, నారా నరసింహ, కర్రే రాజు, కందుకూరి నరేష్, వేముల లక్ష్మీనరసయ్య, లక్ష్మయ్య, కొటపాక పాపయ్య, బిక్షపతి ,చిలువేరు రవి, కల్లూరి వెంకటరెడ్డి, బిక్షపతి, వెంకటస్వామి, చంద్రమౌళి ,సుధాకర్, దేవేందర్, శ్రీను, దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ కరుణాకర్, ఉపసర్పంచ్ కిషన్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య, గుంటి మల్లేష్, వెంకటేష్, కరుణాకర్, యువకులు పాల్గొన్నారు.



## వరి కోత అవశేషాలను కాల్చొద్దు

### నాంపల్లి ఏవో బండారు శివ



**నాంపల్లి,మే,15(జనంసాక్షి)**
పంట కోత అనంతరం మిగిలే వరి అవశేషాలు, వ్యవసాయ వ్యర్థాలను కాల్చకూడదని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడం, భూమి సారవంతత తగ్గిపోవడం, పర్యావరణానికి , ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించబడును. సాధారణంగా వ్యవసాయ వ్యర్థాలు లేదా స్టబుల్ కాల్చినట్లయితే రూ. 5,000/- వరకు జరిమానా విధించబడు తుందన్నారు. భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చినట్లయితే రూ. 25,000/- వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.వ్యవసాయ శాఖ, గ్రామపంచాయతీ, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించనున్నారు. స్టబుల్ బర్నింగ్కు పాల్పడే రైతులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడును. కావున రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలన్నారు. పంట అవశేషాలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించడం, పశువుల మేతగా ,కంపోస్ట్ తయారీకి వినియోగించడం మల్చింగ్ పద్ధతిలో నేల సంరక్షణకు ఉపయోగించడం పర్యావరణ పరిరక్షణ మరియు భూమి ఆరోగ్యం కోసం స్టబుల్ బర్నింగ్ను పూర్తిగా నివారించాలని మండల వ్యవసాయ శాఖ రైతులకు సూచించారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

### - సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం. మే 15 (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజా పాలన- ప్రగతి ప్రాణాలిక లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రంథాలయాభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్ నేత , పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి, నీల అనిత శంకర్ ముదిరాజ్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, గ్రంథాలయ పాలకురాలు గంగాపురం ఉదయశ్రీ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్, సింగం కృష్ణ, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గుండ్లపహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలు



పాలక వీడు (జనంసాక్షి) :గుండ్లపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా హజరత్ సయ్యాదినా షేక్ ముస్తఫా ఖాద్రి గంధం మహోత్సవంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపి, భూక్యా గోపాల్ నాయక్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతీలాల్ నాయక్, పాల్గొని దర్గాలో చాధర్ కప్పి గంధం ఎక్కించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దర్గా ముజావార్ సయ్యద్ హుస్మాన్ భాష వారికి దట్టి కప్పి బాబా గారి తీర్థ ప్రసాదాలు వారికి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాఘవపురం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ సైదులు, గుండ్లపహాడ్ ఉప సర్పంచ్ ఎండి వాజిద్, వార్డు సభ్యులు మట్టయ్య, వెంకటేశ్వర్లు నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్లో ఉపాధి కూలీల అందోళన

### అంక్షలు లేకుండా ఉపాధి కల్పించాలి - వ్యకాస



**కారేపల్లి, మే15(జనంసాక్షి) :**
ఉపాధి హామీ సమస్యలపై కారేపల్లి మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధీ కూలీలు శుక్రవారం అందోళన చేశారు. ఉపాధీ పనులకు రెండు సార్లు ఫోటో, నిధులలో కోత, సమ్మర్ అలవెన్స్లు నిలిపివేత, పని ప్రాంతంలో సౌకర్యాలు కల్పన, పనిముట్ల పంపిణి చేయాలని ఉపాధీ కూలీలు డిమాంఢ్ చేశారు. అనంతరం జీపీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వ్యకాస మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధీ హామీ చట్టానికి తూట్లు పొడిచి రాజ్యాంగ బద్ద పని హక్కును హరిస్తుందని విమర్శంచారు. ఎన్ఆర్ఈజీఎస్ ను వీబీజీరాంజీ గా పేరు మార్చటంతో పాటు నిధులలో కోత విధించిందన్నారు. రోజు వారి కూలీ రూ. 307 ఇవాల్సి ఉండగా ప్రస్తుతం రూ. 150 కూడా పడటం లేదన్నారు. పని ప్రదేశాలలో టెంట్, నీరు, మెడికల్ కిట్స్ కల్పించటం లేదన్నారు. కూలీలకు ప్రమాధ భీమా కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని ప్రమాదానికి గురైతే రూ. 10 లక్షలు సాయం అందించాలన్నారు. ఉపాధి పనులను 200 రోజులకు పెంచి రూ. 600 వేతనం, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం సమస్యలపై వ్యకాస నిర్వహిస్తున్న పోరాటాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఉపాధీ కూలీలు జయసుధ, పద్మ, బాయమ్మ, సుజాత, నాగమణి, మౌనిక, అంబిక, విజయ, దశరథ్, పుల్లయ్య పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చవద్దు.. భూసారాన్ని కాపాడుకుందాం..!

### వ్యవసాయ విస్తరణాధికారి నాగార్జున రైతులకు పిలుపు..

### నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవు..



**చండూరు, మే 15 (జనంసాక్షి)**
శుక్రవారం రోజు చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారి నాగార్జున రైతులకు పలు కీలక సూచనలు చేశారు పంట వరి కోతల అనంతరం వరి పొలాల్లో మిగిలే అవశేషాలు కొయ్యలు మరియు ఇతర వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం పూర్తిగా నిషేదించబ డిందని తెలిపారు వరి కొయ్యలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత తగ్గిపోవడం పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్రహాని కలుగుతుందని పేర్కొన్నారు రైతులకు మేలు చేసే వానపాములు సూక్ష్మజీవులు బదనికలు వంటివి నశించిపోతాయని తెలిపారు కాల్చిన సమయంలో వెలువడే పొగ కారణంగా శ్వాస కోశ సమస్యలు దగ్గు కంటి మంటలు ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు అదేవిధంగా పొలంలో గాలి ప్రసరణ నీటిచోరబాటు తగ్గిపోవడంతో తదుపరి పంట దిగుబడి పై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు భూమి గట్టిపడి నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం తగ్గి చౌడుగా మారే అవకాశం ఉందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించబడతాయి అని హెచ్చరించారు. అలాగే వచ్చే వానాకాలనికి సంబందించి వ్యవసాయ శాఖ సూచించబడిన సన్నాలు అయిన బీపీటీ 5204, తెలంగాణ సోనా, జైశ్రీరామ్ హెచ్ఎంటి, విజిఎల్,జేజిఎల్ వంటి ఎనిమిది వరి రకాలను మాత్రమే సాగు చేసి ఈ రకాల కు మాత్రమే బోనస్ లభిస్తుందని తెలిపారు.

## నీటి సంపులో పడి మహిళ మృతి



**పెన్ పహాడ్, మే 15 (జనం సాక్షి) :**
మండల కేంద్రం లో సీతారాంపురం కాలనీ కి చెందిన పెంతల నాగరాణి (46) ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రంలోనీ సీతారాంపురం కాలానికి చెందిన పెంతల నాగరాణి గత సంవత్సరం ల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మందులు వాడుతుంది. శుక్రవారం ఉదయం తన ఇంటిలో ఉన్న నీటి సంపులో నీళ్లు తోడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు సంపులో పడిపోయి నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఇంటిలో ఉన్న మృతురాలి తండ్రి బొజ్జ కేశవ రెడ్డి, తమ్ముడు సైది రెడ్డిలు గమనించి చూడగా నాగరాణి నీటి సంపులో మృతదేహంగా కనిపించింది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పెంతల సందీప్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు...



# బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి

## సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్

**తిరుమలాయపాలెం మే 15 (జనంసాక్షి)**

తిరుమలాయపాలెం మండలంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను పోక్సో చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వసపంగు వీరన్న మాట్లాడుతూ రాజకీయ అండదండలతో మైనరు బాలికను పలుమార్లు లైంగిక సంబంధాలు కొనసాగిస్తూ హింసకు గురి చేశాడని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన గాని ఇంతవరకు పోలీసులు అతనిని అరెస్టు చేయకపోవటం ఫోక్సో కేసు నమోదు చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని వారి పేర్కొన్నారు ఇప్పటికైనా బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేందర్ మండల రైతు సంఘం అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నె ర్సుల వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా నాయకులు బచ్చోడు శాఖ సెక్రెటరీ గుండమల్ల ఉపేందర్ సుబ్లేడు గ్రామ శాఖ సెక్రెటరీ వార్డ్ మెంబర్ పోలె పొంగు ముత్తయ్య మండల సిపిఎం పార్టీ నాయకులు కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలకు పుస్తక పఠనం పునాది

## వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, మే15(జనంసాక్షి) :**

పుస్తక పఠనం ఉన్నత శిఖరాలకు పునాది వంటిదని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయం దినోత్సవాన్ని కారేపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎంవో మాట్లాడుతూ గ్రంథాలయాలు హార్ట్ ఆఫ్ నాలెడ్జిగా ఉండి మన ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తోడ్పడుతాయన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడలు మరియు లిటరరీ కృత్యాలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయని తద్వారా బాల బాలికలు తమ వ్యక్తిత్వ వికాసాభివృద్ధిలో ఇవి చాలా కీలకపాత్ర పోషిస్తాయని ఏఎంవో పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఏఎంవో వెంట ఎంఈవో దుగ్గిరాల జయరాజు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**పెన్ పహాడ్, మే 15(జనం సాక్షి) :**

చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన తూర్పాటి లక్ష్మయ్య (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు తూర్పాటి లక్ష్మయ్య తన గ్రామానికి చెందిన పర్వతం లక్ష్మయ్య, చింత అయ్యప్పలతో కలిసి మండల పరిధిలోని ఎస్. అన్నారం బ్రిడ్జి గ్రామంలో జరిగిన పండుగ కార్యక్రమా నికి గురువారం కారులో వెళ్లాడు. అక్కడ ముగ్గురు కలిసి మద్యం సేవించిన అనంతరం మధ్యాహ్నం 01 గంటల సమయంలో తూర్పాటి లక్ష్మయ్య, అతని బామ్మర్ది పర్వతం లక్ష్మయ్య కారులోనే నిద్రపోయారు. కొంతసేపటి తరువాత పర్వతం లక్ష్మయ్య లేచి వెళ్లగా, తూర్పాటి లక్ష్మయ్య మాత్రం నిద్రలోనే మృతి చెందినట్లు గుర్తించారు.మృతుడు అనారోగ్యం కారణంగా లేదా ఇతర కారణాలతో మరణించి ఉండవచ్చని అనుమానంతో మృతుడి భార్య తూర్పాటి శాంతమ్మ అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు...

# ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

**కల్లూరు మే 15(జనంసాక్షి)**



ఉపాధి హామీ పథకం పాత పద్ధతి లోనే సమగ్రంగాఅమలు చేయాలి అని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దోమతోటి పుల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బందు లో భాగంగా ఎర్రబోయినపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దోమ తొట్టిపుల్లయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, గ్రామీణ పేదలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని, అలాగే విబిజి రాంజీ బిల్లును రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ పేదల జీవనోపాధి కోసం ఉపాధి పనులను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో తిగుళ్ల బాబు బీరవల్లి మోహన్రావు బీరవల్లి కరిష్మా , పెద్ద అంజి, తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తూ నిప్పుపడి పైపులు గడ్డి వాము దగ్ధం

**పాలేరు మే (15) జనంసాక్షి**

ఖమ్మం జిల్లా తీర్ధలాయపాలెం మండలం పైనంపల్లి గ్రామంలో మధ్యానం ప్రాంతంలో ప్రమాదం వశాత్తూ నిప్పు అంటుకొని వ్యవసాయ బావుల వద్ద ఉన్న ప్లాస్టిక్ పైపులు కాలిపోయిన వి వరి పొలం అవశేషాలు కాలుకుంటూ. పోయి గట్టిగుండ్ల ముత్తయ్య వరిగడ్డి.వాము కూడా అగ్నికి ఆహుతి అయింది ఈ లోపు ఫైర్ ఇంజిన్ కు సమాచారం అందించగా మంటలను అదుపులో కి తెచ్చారు కానీ అప్పటికే నష్టం జరిగింది ఎండాకాలం పంట. అవశేషాలు కాల్చ వద్దని ఎన్ని ప్రకటనలు చేసినా. ప్రమాదం వశాత్తూ నిప్పు వల్ల జరగాల్సిన నష్టం జరుగుతునేవున్నది.

# పేదలపై ధరల భారం మోపిన బీజేపీ

## పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి - సీపీఐ(ఎం)

**కారేపల్లి, మే15(జనంసాక్షి) :**

ప్రజలతో ఎన్నికల అవసరం తీరగానే బీజేపీ ప్రభుత్వం ఆమాంతం డీజిల్, పెట్రోల్ ధరలు పెంచిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మోదీ అధికారం వచ్చిన తర్వాత పేదల గురించి కాకుండా తన కార్పొరేట్ మిత్రుల నష్టాల గురించి ఆలోచిస్తున్నాడని ఎద్దేవా చేశారు.పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భారం పడుతుందన్నారు.పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బస్సు ఛార్జీలు, క్యాబ్ సేవలు వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో దేశం అభివృద్ధి జరగాలంటే బిజెపికి ఓటెయ్యండని చెప్పిన ప్రధాని మోదీ ఎన్నికలు అవసరం తీరిన తర్వాత బీజేపీ డబల్ ఇంజన్ సర్కారు మాయ మాటలు ప్రజలు అర్థం అవుతుందన్నారు. ప్రజాగ్రహం చవిచూడక ముందే తక్షణమే పెంచిన ధరలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర పెంపుపై సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ ని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి!

- ○బండి భగీరథ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
- ○బిఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ్ తెట్టెల పాడు సర్పంచ్ చిర్రా నరసమ్మ

**తిరుమలాయపాలెం మే 15 (జనంసాక్షి):**

మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి. మైనర్ బాలికపై అత్యాచారం చేసి స్వేచ్ఛగా తిరుగుతున్న బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ బిఆర్ఎస్ మండల పార్టీ నాయకురాలు తెట్టెలపాడు సర్పంచ్ చిర్రా నర్సమ్మ డిమాండ్ చేశారు. బండి భగీరథ విషయంలో తెలంగాణ పోలీస్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వారు మీడియాతో మాట్లాడుతూ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు తన కుమార్తెను సంవత్సరకాలంగా అత్యాచారం చేస్తున్నాడని ఓ తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేటి వరకు పోలీసులు సరైన స్థాయిలో స్పందించడం లేదని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయటం తీవ్రమైన నేరమైనప్పటికీ బండి సంజయ్ కుమారుడికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ఆడపిల్లలపై చిన్నారులపై దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు స్వయానా కేంద్ర సహాయ హోం మంత్రి కొడుకే మైనర్ బాలికపై అత్యాచారం చేశారని అన్నారు. ఈ కేసును పక్కదోవ పట్టించేందుకు బండి సంజయ్ తనకున్న





పలుకుబడిని ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మీడియాను వ్యవస్థలను మేనేజ్ చేసిన బండి సంజయ్ న్యాయమూర్తులను సైతం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచార ఘటన నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే సంజయ్ ఆ పదవిలో ఉంటే అది సాధ్యం కాదని గద్దం స్వామి స్పష్టం చేశారు. మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బండి సంజయ్ పాత్రపై కూడా విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు బిజెపితో ఉన్న చీకటి ఒప్పందం ఈ కేసుతో మరోసారి బట్టబయలైందని గద్దం స్వామి అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన తెలంగాణ మహిళా మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. బండి సంజయ్ కి ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయం తెలంగాణలో సాగుతుందని బిల్లగిరి ధనుంజయ్ చిర్రా నరసమ్మ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక అత్యాచార ఘటనపై సిపిఐ ఎం తోపాటు అనుబంధ ప్రజా సంఘాలు ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయని వెంటనే బండి భగీరథుని అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కే ఓ సి ఓ బి కార్మికులకు ఈపీఎఫ్ వెంటనే చెల్లించాలి

**సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు)రాష్ట్ర అధ్యక్షులు ఎం డి రాసుద్దిన్**



**టేకులపల్లి,మే 15(జనంసాక్షి):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో( ఓబి )విధులు నిర్వహిస్తున్న డ్రైవర్స్, హెల్పర్స్,బ్లాస్టింగ్ తదితర విభాగాల కార్మికులకు ఈపీఎఫ్ గత 12 నెలల నుండి జమ కావడం లేదని వాటిని వెంటనే కార్మికుల ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయాలని కోరుతూ శుక్రవారం ఏజిఎం పర్సనల్ కొత్తగూడెం వారికి సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు ఎం డి రాసుద్దీన్,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ లు మాట్లాడుతూ కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ కంపెనీ ఓ బి లో సుమారు 300 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారి ఖాతాలలో ఈపీఎఫ్ సుమారు 12 నెలల నుండి జమకావటం లేదని అన్నారు. సింగరేణి అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ చలనం లేదని అన్నారు. తక్షణమే ఈపీఎఫ్ కార్మికుల ఖాతాలలో జమ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,ఇల్లందు ఏరియా అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎన్నిక కాంగ్రెస్ గెలుపుకు దోహదం కావాలి

○ నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ

○ చంద్రుగొండలో కేక్ కట్ చేసి సంబరాలు



**చంద్రుగొండ, మే 15 (జనంసాక్షి):** చంద్రుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నల్లమోతు వెంకటరమణ ఎన్నిక అవ్వడంతో మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి నల్లమోతు వెంకటరమణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నల్లమోతు వెంకటరమణ తో పాటు మండల ప్రధాన కార్యదర్శిగా బీ కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులుగా దారం గోవింద్ రెడ్డి కాశీ విశ్వనాధులు ఎంపిక కావడంతో వారిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా నల్లమోతు వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఆది నుంచి పనిచేసిన తనకు రాష్ట్ర జిల్లా నాయకత్వంతో పాటు అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన ఎంపిక లో భాగస్వాములు కావటం ఆనందం కలిగించిందన్నారు. అదేవిధంగా హోంశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి కార్యకర్త మండల నాయకులు సైతం ఏ ఎందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎటువంటి భేదాభి ప్రాయాలు లేకుండా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్ ఫజల్ భక్ష్, బొర్రా సురేష్, సర్పంచులు, మండల ఎస్సీ బీసీ ఎస్టీ సంఘాల అధ్యక్ష, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే సహకార సంఘం ఎన్నికలు జరిపించాలి

**తహశీల్దార్ కార్యాలయంలో రైతుసంఘం జిల్లా నాయకుల వినతి**

**బూర్గంపహాడ్ మే 15 (జనంసాక్షి)** తక్షణమే సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర రైతుసంఘం పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు ఆ సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతుసంఘం సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, సీపీఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రభుత్వం అప్రజాస్వామికంగా పాలకవర్గాన్ని కొనసాగించాలని మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 13 మంది సభ్యుల పాలకమండలి సభ్యులను అధ్యక్ష, డైరెక్టర్ పదవుల్లో నామినేటెడ్ చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తక్షణమే సహకార సంఘం ఎన్నికలు రాజ్యాంగ బద్ధంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్సూర్, భూక్యా శ్రీను, సింగంబోయిన వెంకటేశ్వర్లు, ఎట్టి భద్రు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

**నూతన ఆర్గనైజర్ ఎన్నిక**

**మండల పార్టీ ఆర్గనైజర్ గా మోరంపూడి నాగేశ్వరరావు**

**పార్టీ సభ్యత్వాలు ,అభివృద్ధిపై చర్చ**





**అన్నపురెడ్డిపల్లి మే 15 (జనంసాక్షి)** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు జిల్లా పార్టీ కార్యదర్శి షాబీర్ పాషా ఆధ్వర్యంలో జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు. షాబీర్ పాషా మాట్లాడుతూ సమావేశం ముఖ్య ఉద్దేశం పార్టీ యొక్క సభ్యత్వాలు మరియు నూతన ఆర్గనైజర్ ఎన్నికను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటు చేసి యొక్క మండలానికి అధిక బాధ్యతను తీసుకొని మండలంలోని పార్టీని బలోపేతానికి కృషిచేసి సమిష్టి కలివిడిగా పార్టీ అభివృద్ధిని సాధించి బూజీవ పార్టీల కంటే మిన్నగా పార్టీ అభివృద్ధి సాధించాలని నూతన మరియు పాత మండల నాయకత్వానికి సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల సిపిఐ ఆర్గనైజర్ మోరంపూడి నాగేశ్వరరావు, మరియు మండల అధ్యక్షుడు వుకే నారాయణ సహాయ కార్యదర్శి పలగాని రామకృష్ణ మరియు చంద్రుగొండ సిపిఐ మండల అధ్యక్షుడు బొర్రా కేశవులు, జిల్లా పార్టీ సభ్యులు జడ శీను పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహమ్మద్ జావిద్ జ్ఞాపకార్థంగా అన్నం ఫౌండేషన్‌లో సేవా కార్యక్రమం

**మానవత్వాన్ని చాటిన కుమార్తెలు.. వికలాంగులు, పేదలకు బట్టలు , పండ్ల పంపిణీ**

**ఖమ్మం టౌన్, మే 15 (జనంసాక్షి)** ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్ లో శుక్రవారం హృదయాలను హత్తుకునే సేవా కార్యక్రమం నిర్వహించారు. దివంగత మహమ్మద్ జావిద్ గారి జ్ఞాపకార్థంగా ఆయన కుమార్తెలు షహేలా జావీద్, మాదిహ జావీద్ మానసిక వికలాంగులు మరియు నిరుపేదలకు బట్టలు, పండ్లు పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో బాధల్లో ఉన్నవారికి చేయూతనందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా తండ్రి పేరు చిరస్థాయిగా నిలిచేలా ప్రయత్నిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అన్నం ఫౌండేషన్‌కు అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వారి సేవా భావాన్ని అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు, ముక్రం ఖాన్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.







## మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునికి సన్మానం

**బూర్గంపహాడ్ మే 15 (జనంసాక్షి)** ఇటీవల బూర్గంపహాడ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మందా నాగరాజు ను శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచ్గా ఎన్నికైన అనతికాలంలోనే 18 పంచాయతీల సర్పంచ్ల ఆమోదంతో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా నాగరాజు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. పంచాయతీ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ అభివృద్ధితో పాటు 18 పంచాయతీల్లో సర్పంచ్లకు సంబంధించిన సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం ముందుండి నడిపే నాయకుడు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం యాదవ్, మల్సూర్, సింగబోయిన వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, సోడె వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

## భారాలు వేయడమే ప్రధమ కర్తవ్యంగా పెట్టుకొన్న మోడీ - వై విక్రమ్

## సీపీఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




**ఖమ్మం, (జనంసాక్షి) :** జనం ఓట్లు వేసి గెలిపిస్తే ఆ జనంపైనే ప్రతి రోజూ ధరలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి సిగ్గు వుండాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు శుక్రవారం ఎన్ఎస్టీ రోడ్ పై పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని నిస్సిగ్గుగా తాకట్టు పెట్టడం బిజెపి ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. దేశభక్తి పేరుతో దేశ సంపదను, దేశ ప్రభుత్వ రంగాలను, లాభాల్లో వున్న పరిశ్రమలను అమ్మాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం చేయడం పెద్ద దేశద్రోహం అని అన్నారు. ప్రతి రోజు పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు వేయడమే ప్రధమ కర్తవ్యంగా మోడీ ప్రభుత్వం పని పెట్టుకుంది అని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు కాగానే భారాలు వేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వచ్చే నాటికి లీటరు ధర 60 రూపాయలు వుంది అని నేడు పెంచిన 3 రూపాయలు ధరతో ఖమ్మం నగరంలో ఒక లీటరు పెట్రోలు ధర 110 రూపాయలు పెరిగింది అని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో పెట్రోల్ ధర లీటరు 200 రూపాయలు పెంచే వరుకు మోడీ నిద్ర పోడు అని ఎగతాళి చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే ప్రజలు సరియైన టైం లో బుద్ధి చెప్పటం ఖాయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, ఆఐ నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి మోహన్ రావు, ప్రవీణ్, రాజు, బండారు యాకయ్య, మెహరిన్నసా బేగం , జె వెంకన్న బాబు, భద్రం, కూరపాటి శ్రీనువాసురావు, బాగం అజిత, తదితరులు పాల్గొన్నారు.





# కార్మికులకు అండగా పల్లా కిరణ్

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలో కార్మిక, కర్షక, శ్రమజీవులు, పారిశుధ్య కార్మికులకు అండగా నిలుస్తూ పల్లా కిరణ్ ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. పల్లా జాన్ రాములు మనవడు, పల్లా కిరణ్ కుమార్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 70 మందికి పైగా పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి, మహిళలకు చీరలు, పురుషులకు చొక్కా?ప్యాంట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్మికుల మధ్యనే పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, హంగు ఆర్భాటాలతో కాకుండా ప్రజల కోసం ఎండవానలు లెక్కచేయకుండా చెత్త కుప్పల్లో, మురికి కాలువల్లో శ్రమిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల మధ్య తన కుమారుడి పుట్టినరోజు జరపాలని భావించామని తెలిపారు. వారికి చిన్న సత్కారం, కానుక అందించడం ఆనందంగా ఉందన్నారు. గత రెండు దశాబ్దాలుగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజల కోసం పల్లా కుటుంబం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, కరోనా సమయంలో వేలాది మందికి ఆహార పంపిణీ, వరద బాధితులకు సహాయం, పేదలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు విద్యాసహాయం, వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాథ బాలబాలికలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

# తక్కువ పెట్టుబడులతో లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి



**కల్లూరు మే 15 (జనంసాక్షి)** తక్కువ పెట్టుబడులతో మంచి దిగుబడులు వచ్చే లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు డా ఎమ్.రామ్ ప్రసాద్, డా , పి ఝాన్సీ రాణి , మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని, కల్లూరు మండలం పెద్ద కోరుకోండి గ్రామం లోనీ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడారు. డా. పి ఝాన్సీ రాణి మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాల లక్షణాలను సేంద్రియ వ్యవసాయం లొ పచ్చిరొట్ట పంటల ఉపయోగాలు, వాటిని ఉప యోగించడం వల్ల సేంద్రియ కర్బనం నేల కి అంది భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలి పారు. అదేవిధంగా పంట మార్పిడి ఆవశ్యకత, పంటల వైవిధ్య కరణం పాటించి అదనపు ఆదాయం పొందా లని రైతులను కోరారు. డా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, సమగ్ర యాజమాన్యాన్ని పాటించి సాగు ఖర్చు తగ్గించు కోవాలని తెలియ జేశారు. అదే విధంగా వరి లో నారు మడి, ప్రధాన పొలం లో యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ, మట్టి పరీక్ష గురించి వివరించారు. సమస్యాత్మక భూములకు పరిష్కారాన్ని సూచించారు. వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప ప్రభుత్వ సబ్సిడీ ల గురంచి రైతులకు తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, దేవరపునాగమణి , జిల్లామత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు మరసకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు,పంచాయతీ సెక్రటరీ బత్తుల నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట లీల, పవన్ కళ్యాణ్ , విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# "గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతం

## ప్రజల సేవకు 24 గంటలు అందుబాటులో ఉంటా : పారుపల్లి విజయకుమార్"







**మధిర, మే 15 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ రామచంద్రపురం, రొంపిమాళ్ల గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారి దూరదృష్టి నాయకత్వం, నిరంతర కృషి వలన మధిర మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ప్రశంసించారు.ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి, గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ అందరి సహకారంతో మధిర మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ,మీ అందరి సహకారం నాకు ఎంతో అవసరం. మనమందరం కలిసి పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుంది. మీ అందరి సహకారం తో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్దాం. నేను మీకు 24 గంటలు అందుబాటులో ఉంటాను. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా నన్ను సంప్రదించవచ్చు. వెంటనే స్పందించి మీ సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తాను. అవసరమైతే ఆ సమస్యలను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేలా కట్టుబడి ఉంటాను అని హామీ ఇచ్చారు.అందరూ ఐక్యంగా పని చేస్తే పార్టీ బలపడటమే కాకుండా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కర్నాటి రామారావు , జిల్లా సెక్రటరీ పులిబండ్ల చిట్టిబాబు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ , సర్పంచ్ సంపసాల రామకృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల సేవా ప్రయాణానికి ఘన గుర్తింపు

## మధిర సేవా సమితికి

## "నవశకం" ఆధ్వర్యంలో సత్కారం







**మధిర, మే 15 ( జనంసాక్షి) :** గత 25 సంవత్సరాలుగా మధిర పట్టణంలో మధిర సేవా సమితి ఆధ్వర్యం లో నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నందుకు గాను "నవశకం"ఆధ్వర్యంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావుని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని నవశకం నిర్వాహకులు మేకల రమేష్,కూరపాటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సమాజ సేవలో మధిర సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మాధవరపు నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్త,డాక్టర్ కోట రాంబాబు, బాబ్లా,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్,పుల్ల ఖండం చంద్రశేఖర్14 వ వార్డు కౌన్సిలర్ శ్రీపాల శెట్టి వెంకట్రావు,నగిరి కంటి గోవిందు,మధిర పట్టణంలోని వివిధ సేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాల వినియోగంతో విజ్ఞానం పెంపొందించుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మే 15 (జనం సాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ ప్రభాకర్ హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని పఠన అలవాటు పెంపొందించు కోవాలని సూచించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు, పత్రికలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ అనేక మంది విద్యార్థులు గ్రంథాలయ సేవలను వినియోగించు కుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, స్కూల్ అసిస్టెంట్ బ్రహ్మచారి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, మురహరి, కుమార్, గ్రంథాలయ సిబ్బంది కావ్య, శోభ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇంటి పనివారిని నియమించుకునే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**మోత్కూర్ మే 15 (జనంసాక్షి):** ఇంట్లో పనిమనుషులు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్‌లు, కుక్‌లను నియమించు కునే సమయంలో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా వ్యవహరించాలని మోత్కూర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత దృష్ట్యా విడుదల చేసిన అవగాహన సూచనలను వివరించారు.పనిమనుషులను నియమించే ముందు వారి పూర్తి వివరాలు, ఆధార్ కార్డు, ఫోటో, శాశ్వత చిరునామా, మొబైల్ నంబర్లు సేకరించి ధృవీకరించుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చిన వారిని నియమించే సందర్భంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమీప పోలీస్ స్టేషన్‌లో వారి వెరిఫికేషన్ చేయించుకోవడం ఉత్తమమన్నారు. ఇళ్లలోని నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువుల సమాచారం అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని కోరారు.ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పొరుగువారితో పరస్పర సమాచారాన్ని కొనసాగించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రజల అప్రమత్తతే కుటుంబ భద్రతకు ప్రధాన ఆధారమని, పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.



## జనజాతీయ గరిమా ఉత్సవ్ - 2026 అభివృద్ధికి సాంకేతికత ఒక ప్రేరక శక్తి

**దేవరకొండ, మే 15(జనంసాక్షి)** డిజిటల్ అవగాహన, పారిశ్రామికోత్పత్తి అభివృద్ధి, ఆవిష్కరణలు మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించేమే జనజాతీయ గరిమా ఉత్సవ్ ? 2026 ప్రధాన ఉద్దేశమని సాంకేతిక సెషన్‌ను ఫ్లావెరిట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ స్వామి యాతం , బంజారా మార్క్స్ సొసైటీ డైరెక్టర్ లావుడి భాష తెలిపారు. శుక్రవారం గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ఒ తెలంగాణ ఆధ్వర్యంలో, గిరిజన సంక్షేమ శాఖ ,రాష్ట్ర నోడల్ విభాగం సహకారంతో దేవరకొండ మండల పరిధిలోని పెంచికలపాడు మోడల్ స్కూల్ వద్ద ఏ ఐ ఒ డిజిటల్ అవగాహన, గిరిజన పారిశ్రామికోత్పత్తి, ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు వీడీవీకే అనుసంధానం అంశాలపై ప్రత్యేక శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 35 మంది గిరిజన కళాకారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. బంజారా హస్తకళలు, గిరిజన ఆభరణాలు, ఎంబ్రాయిడరీ కళాఖండాలు,ఇతర సంప్రదాయ గిరిజన కళారూపాలను ప్రదర్శించారు. ఈ ఉత్పత్తులు గిరిజన సమాజాల గొప్ప సాంస్కృతిక వారసత్వానికి,సంప్రదాయ నైపుణ్యాలను ప్రతిబింబించాయి. ఎం. అరుణ ఎస్. జ్యోతి, గిరిజన కళాకారులను సమీకరించి కార్యక్రమంలో పాల్గొనడానికి తోడ్పాటు అందించారు.అనంతరం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ సాధనాలు కాన్వా వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకేజింగ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్ మరియు గిరిజన ఉత్పత్తుల ప్రోత్సాహంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికత ద్వారా గిరిజన కళాకారులు తమ ఉత్పత్తుల ప్రాచుర్యాన్ని పెంచుకొని స్థిరమైన ఉపాధి అవకాశాలను ఎలా సాధించగలరో వివరించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ సాక్షరత, సోషల్ మీడియా ప్రచారం, ఈ-కామర్స్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తి అభివృద్ధి మరియు వన్ ధన్ వ్యవస్థలో గిరిజన పారిశ్రామికోత్పత్తి బలోపేతంపై అవగాహన కల్పించబడింది. ఉత్పత్తుల లేబుల్స్, ప్రచార పదార్థాలు మరియు ప్యాకేజింగ్ రూపకల్పన కోసం సులభమైన డిజిటల్ సాధనాలపై ప్రాక్టికల్ ప్రదర్శనలు కూడా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం వికసిత భారత్ ఏ2047 దిశగా గిరిజన కళాకారులను శక్తివంతం చేయాలనే గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సంస్థ సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. జి. చలవాడి, ఉప మేనేజర్, కె. రాంబాబు, అసిస్టెంట్ మేనేజర్ వెంకట సాయిరామ్ పాల్గొన్నారు.



## మునుగోడు టాపర్‌గా 'గాంధీజీ' విద్యార్థిని ఘన సన్మానించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు, మే 15 (జనంసాక్షి)** ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588 /600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను, 575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామిలందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాసుదారులకు నేడు ఇంటర్వ్యూ

**మునుగోడు, మే 15, (జనంసాక్షి)** 2025 -26 సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్టు ఎంపీడీవో యోగేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### రైతులు ఆందోళనలు చెందవద్దు అండగా ఉంటాం

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, మే 15 (జనంసాక్షి):** కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి మహాధర్నా నిర్వహించి ధాన్యాన్ని తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ధర్నాతో సుమారు గంటసేపు ట్రాఫిక్ స్తంభించింది అనంతరం ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలతో రైతులను మోసం చేస్తోందని దళారుల వ్యవస్థను అడ్డం పెట్టుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ ధాన్యాన్ని కొనకుండా కాలం గడుపుతున్నారన్నారు. మిల్లర్లు తరుగు పేరిట ప్రభుత్వ నాయకుల అండదండలతో విపరీతంగా దోచుకుంటున్నా కానీ అధికారులు స్పందించకపోవడం దారుణం అని అన్నారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ అధికారులు జవాబుదారీగా పని చేయాలన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు దగా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో రైతుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు కమిషన్లు దండుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రతి తప్పును రైతులు, ప్రజలు, యువకులు పూర్తిగా గమనిస్తున్నారన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించి కోతలు విధించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, టీవీఎస్ రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, పల్లా ప్రవీణ్ రెడ్డి, ఎల్గూరి వల్లపు రెడ్డి, రేటినేని ముత్యంరావు, కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రు నాయక్, సర్పంచులు కావటి వెంకటేష్, రమావత్ తులసీరామ్, రాజశేఖర్ రెడ్డి, రమావత్ దీప్లాల్, గుండెబోయిన లింగం యాదవ్, దాచేపల్లి నరేందర్ శేఖర్ యాదవ్, పెద్దిశెట్టి సత్యనారాయణ, పంగ లాలయ్య, హరికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ గళం రిపోర్టర్ రావుల వెంకటనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు: మే 15 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు తెలంగాణ గళం రిపోర్టర్ రావుల వెంకటనారాయణ గౌడ్ 51వ జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో సహచర పాత్రికేయులు స్నేహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల జనం సాక్షి రిపోర్టర్ పోలేపల్లి శేఖర్,ప్రభ న్యూస్ రిపోర్టర్ ముష్టిపల్లి లింగస్వామి మరియు పూర్వ విద్యార్థి రావుల తిరుమలేష్, ఓంకార్ పాల్గొని గుర్రంపోడు మండల సీనియర్ పాత్రికేయులు తెలంగాణ గళం రిపోర్టర్ రావుల వెంకటనారాయణ గౌడ్ ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గుర్రంపోడు మండల సీనియర్ పాత్రికేయులు తెలంగాణ గళం రిపోర్టర్ రావుల వెంకటనారాయణ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు.

## కేన్స్ రెడ్ కార్పెట్‌పై పోచంపల్లి ఇక్కత్ మెరవనుంది

**భూదాన్‌పోచంపల్లి,మే15(జనంసాక్షి )**



ఇక్కత్ చేనేత అంబాసిడర్ రష్మీ ఠాకూర్ 2026లో జరిగే 79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ రెడ్ కార్పెట్‌పై భారత దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా పోచంపల్లి ఇక్కత్ చేనేత ప్రపంచ వేదికపై ప్రదర్శించబడుతుందని పేర్కొన్నారు. ఈ గుర్తింపు పోచంపల్లి నేతన్నలు, నేతక్కల కష్టానికి దక్కిన గౌరవమని తెలిపారు. తనను ఇక్కత్ చేనేత అంబాసిడర్‌గా నియమించిన భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ, చేనేత శాఖ అధికారులు, పోచంపల్లి సంస్థలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మగ్గం నుండి రెడ్ కార్పెట్ వరకు తెలంగాణ నుండి కేన్స్ వరకు ఈ ప్రయాణం ప్రారంభమైంది అని రష్మీ ఠాకూర్ పేర్కొన్నారు.

## వేగవంతంగా ధాన్యం సేకరణ

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ, ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ఆత్మకూర్ (ఎస్), నూతనకల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, స్థానిక రైస్ మిల్లులను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రధానంగా ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులు, అన్‌లోడింగ్ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు.ఈ సమస్యలను పరిష్కరించేందుకు లారీల కొరత లేకుండా రవాణా శాఖ, పోలీస్ అధికారుల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం సేకరణకు మళ్లిస్తున్నామని అన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌ను నియమించామని తెలిపారు.ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి ఆన్ లోడింగ్ వేగవంతం చేస్తున్నామని చెప్పారు.మండల స్థాయిలో కొనుగోళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మండల ప్రొక్యూర్మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెవెన్యూ, సివిల్ సప్లై,పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాల దృష్ట్యా అలర్ట్ మెకానిజం సిద్ధం చేశామని వెల్లడించారు. ఒకవేళ అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే, రైతులు ఆందోళన చెందవద్దని, అటువంటి ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు హమీన్ సింగ్, శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యాచారం విద్యార్థి బుర్రి సందీప్‌కి A.Kఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ సన్మానం

**హాలియా జనంసాక్షి మే 15**

అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన బురి సందీప్‌ను శుక్రవారం నాడు హైకోర్టు న్యాయవాది అనిల్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూయాచారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బుర్రి సందీప్ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 538 మార్కులతో మండల టాపర్‌గా నిలిచి గ్రామానికి పేరు తెచ్చుకున్నాడు.చిన్న రైతు కుటుంబానికి చెందిన బుర్రి సందీప్ తండ్రి బుర్రి కృష్ణ, తల్లి జ్యోతి గార్ల కుమారుడుగా పుట్టి యాచారం ప్రభుత్వ పాఠశాలే తన విద్యాభ్యాసానికి ఆధారం చేసుకుని మంచి ఫలితాన్ని సాధించిన సంగతి స్థానికుల గర్వార్థంగా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన న్యాయవాది అనిల్ కుమార్ పోషకుల, ఉపాధ్యాయుల మమకారం, విద్యార్థి పరాక్రమం ముఖ్యమని పేర్కొని, సందీప్ భవిష్యత్తులో కష్టపడితే ఐఎఎస్ వంటి ఉన్నత సేవల్లో చేరగలనన్న ఆశవ్యక్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి ముత్తయ్య యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన మల్లేష్ యాదవ్, శీలం శేఖర్, నడ్డి సైదులు, కట్టెబోయిన సైదులు, రవి, శంకర్, కాంసాని పెద్ద నాగయ్య యాదవ్, కాంసాని అంజయ్య, పుట్ట విజయ్ ముదిరాజ్, మన్నెంకోటి సహా గ్రామ పెద్దలు, యువతా ప్రతినిధులు హాజరయ్యారు. స్థానికులు ఈ ఘనతకు ప్రశంసలు పలకమిాదున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం

### ఆందోళనలో రైతన్నలు

### కడియం రామచంద్రయ్య

మోత్కూర్ మే 15 (జనం సాక్షి)
మోత్కూర్ మండలంలోని అనాజిపుర గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం దుర్మార్గమని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రానున్న అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం తడిసిపోతే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను గుర్తించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మోత్కూర్ అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, రాష్ట్ర నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పేరిట బిఆర్ఎస్ పార్టీ నాయకుల డ్రామాలు

### కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 15 (జనంసాక్షి):**



దేవరకొండ నియోజకవర్గంలో రైతుల సమస్యలను సాకుగా చూపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఇది కేవలం అధికార కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై బిఆర్ఎస్ చేపడుతున్న నిరసనలు, ధర్నాల వెనుక అసలు ఉద్దేశం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అయన అన్నారు. పదేళ్ల పాలనలో రైతుల కష్టార్జిత ధాన్యాన్ని తరుగు'పేరుతో దోచుకున్న నాయకులు ఇప్పుడు రైతు ప్రేమికుల్లా నటించడం హాస్యాస్పదమని వారిది మొసలి కన్నీరని విమర్శించారు. రైతుల ఆందోళనలను రాజకీయం చేస్తూ తమ రాజకీయ యాత్రల ద్వారా గందరగోళం సృష్టించడం సరైన విధానం కాదన్నారు. రైతు భరోసా, పంట రుణమాఫీ వంటి అంశాలపై ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తూ గత పాలనలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు బిఆర్ఎస్ నాయకుల డ్రామాలను గమనిస్తున్నారన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా రైతులు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గత పదేండ్లు అధికారంలో ఉన్న నాయకులు విచక్షణ కోల్పోయి విమర్శలు చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో కొద్దిగా ఆలస్యం జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా అత్యధిక వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి ప్రజల సొమ్ములను దోచుకొని ఏమీ తెలియకుండా డ్రామాలు ఆడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు రైతులకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల అరెస్టులు దుర్మార్గం

### దామరోజు వీరాచారి

### హక్కుల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిక

**మోత్కూర్ మే 15 (జనంసాక్షి):**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను అరెస్ట్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోతుందనే విషయం స్పష్టమైందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇప్పటి వరకు సరైన వనరులు, నిధులు, ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఫోరం, జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమైన నేపథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా అరెస్ట్ చేసి కార్యక్రమాన్ని భగ్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఇది ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం చేసిన ఉద్యమంలాగే ఇప్పుడు తమ హక్కుల సాధన కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని ఆయన హెచ్చరించారు. ఉద్యమకారులకు రావాల్సిన నిధులు, గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు కల్పించినప్పుడే సంపూర్ణ తెలంగాణ ఆవిష్కృత మవుతుందని పేర్కొన్నారు. ఇకపై ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని దామరోజు వీరాచారి స్పష్టం చేశారు.

## బండి భగీరథను తక్షణమే అరెస్ట్ చేసి, పోక్సో కేసు నమోదు చేయాలి

**దేవరకొండ, మే 15(జనంసాక్షి )**



మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి, ఆమెను మానసిక క్షోభకు గురిచేసిన బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోని అరెస్ట్ చేయాలని యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు డిమాండ్ చేశారు.?శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో పొట్ట ప్రభు మాట్లాడుతూ సమాజంలో మైనర్ బాలికలపై జరుగుతున్న ఇలాంటి దారుణాలు తీవ్రంగా ఖండించదగినవని అన్నారు. నిందితుడు ఎంతటి ప్రజాప్రతినిధి కుమారుడైనా సరే, చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన బండి భగీరథను ఎలాంటి పక్షపాతం లేకుండా వెంటనే అరెస్ట్ చేసి బాధిత బాలికకు న్యాయం జరిగేలా నిందితుడిపై తక్షణమే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం, పోలీస్ శాఖ తగిన రక్షణ కల్పించాలని,?రాజకీయ బలంతో కేసును పక్కదారి పట్టించాలని చూస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, కొండ్రపల్లి రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.